

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్: 0891-2844000

November 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 17 | పేజీలు : 4


## ఏయూ తరగతుల షెడ్యూల్ విడుదల



**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తరగతుల నిర్వహణకు సంబంధించి సోమవారం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి షెడ్యూల్ విడుదల చేశారు. ముందుగా క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. తరగతుల నిర్వహణపై చర్చించారు. అనంతరం క్యాంపస్ విద్యార్థులు ఎప్పుడు తరగతులకు హాజరుకావాలనేది ఆ షెడ్యూల్లో షెడ్యూల్ ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఒక సంవత్సరం విద్యార్థులకు తరగతులు వుంటే...మిగిలిన విద్యార్థులకు క్లాస్లు ఉండవన్నారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు హాస్టల్ కేటాయిస్తామన్నారు. అనుబంధ కళాశాలలకు గతంలో ఇచ్చిన షెడ్యూల్ను మార్పులు చేసి విడుదల చేస్తామన్నారు. క్యాంపస్ విద్యార్థులకు ఈ ఏడాది ఆగస్టు 21 నుంచి ఆన్లైన్లో పాఠ్యాంశాలు బోధిస్తున్నామని చెప్పారు. పీజీలో ఆర్ట్స్ విద్యార్థులకు తప్ప మిగిలిన సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులకు పరీక్షలు చివరి దశకు వచ్చాయన్నారు. ఆర్ట్స్ విద్యార్థులకు సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభిస్తామన్నారు. ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు డిసెంబరులో తరగతులు నిర్వహిస్తామని ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు.

## విశాఖ వికాసానికి ముఖ్యమంత్రి విశేష కృషి

**ఏయూన్యూస్, నవంబర్;** విశాఖ వికాసానికి రాష్ట్ర ముఖ్యమం త్రివైఎస్ జగన్మోహన్రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం బీచ్ రోడ్డులో నిర్వహించినవుయ్ సపోర్టు వైజాగ్ వాకథాన్లో ఆయన పాల్గొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా విశాఖ నగరం నిలుస్తుందని ఆయన అన్నారు. పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు వాట్సాప్ గ్రూప్ వాక్ విత్ జగన్ గ్రూప్ సభ్యులు వి. విజయసాయిరెడ్డికి స్వాగతం పలికి ఆయనతో కలిసి వాకథాన్లో పాల్గొన్నారు. అనంతరం వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. పరిశుభ్ర, ప్రశాంత, విశాఖను నిర్మించే దిశగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దడంలో యువత భాగం కావాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని దేశానికి ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విశాఖ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఏయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల బృందం గతంలో 2018 సంవత్సరంలో నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఇంజనీర్స్ డే వేడుకలను పురస్కరించుకుని వైఎస్ జగన్మోహన్రెడ్డి యాత్రలో కలిసి పాల్గొన్నారు. అదే బృందం నేడు వాకాన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పాలక మండలి సభ్యులు జేమ్స్ స్టీఫెన్, డీన్ ఆచార్య టి. షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.




### ఆచార్య కృష్ణమోహన్ పునర్నియామకానికి

## ప్రభుత్వం ఆదేశాలు

**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్రవిశ్వవిద్యాలయ కామర్స్, మేనేజ్మెంట్ స్టడీస్' విభాగం విశ్రాంత ఆచార్యుడు ఆచార్య వి. కృష్ణ మోహన్ పునర్నియామకా నికి అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగ ళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సంవత్సరం పాటు ఆయన విశ్వవిద్యాలయంలో విధులు నిర్వర్తించనున్నారు. అతి తక్కువ మందికి మాత్రమే దక్కే అవకాశం ఆచార్య కృష్ణమోహనకు లభించడం పట్ల వర్సిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఆయన ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో ఈ ఉత్తర్వూలతో మళ్లీ ఆయనన్నే మళ్లీ రిజిస్ట్రార్ పదవి వరించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఇన్ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య రవీంద్రబాబు సమక్షంలో ఉత్తర్వూలు అందజేశారు. క-ష్ణమోహన్ రిపాలన సామర్థ్యంతో పాటు సుదీర్ఘ అనుభవం వర్సిటీ అభ్యోన్నతికి సహకరిస్తుందని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభిప్రాయపడ్డారు.




## కళాశాల వార్షిక సంచిక ఆవిష్కరణ

### సంచికను ఆవిష్కరిస్తున్నవీసీ ప్రసాదరెడ్డి తదితరులు



**ఏయూన్యూస్, నవంబర్;** ఏయూ క్యాంపస్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. దాడి వీరు నాయుడు కళాశాల వార్షిక సంచిక, వెబ్సైట్లను బుధవారం వీసీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇన్చార్జి రిజిస్ట్రార్ జి.వి. రవీంద్రనాథ్ బాబు, విద్యాసంస్థల చైర్మన్ దాడి. రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ పాల్గొన్నారు.



# ఏయూ డిగ్రీ ఫలితాలు విడుదల

**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిగ్రీ చివరి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు ఆంధ్ర విశ్వ కో యూజీ పరీక్షల డీన్ పరిషత్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 24.328 విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 16,651 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. డిగ్రీలో 68.44 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సీబీసీఎస్ విభాగంలో బీఏలో 85.86, బీబీఏ 94,75, బీసీఏలో 85.71, బీహెచ్ ఎంసిటిలో 95.12, బీఎస్సీలో 62.28, బీకామ్ సీఏ ఎస్ 70.58, బీకామ్ జనరల్లో 80.41 శాతం ఉత్తీర్ణత సాధించాడు.

**ప్రథములు వీరే..** బీఏలో కె. శ్రావణి (9.17), బీబీఏలో జి. వినీల ప్రియ(8.67), బీసీఏలో వై.హరిత(8.95), బీకా మీ (కంప్యూటర్స్)లో రమ్య(8.71), బీకామ్ జనర ల్లో షర్మిలప్రియ (9), బీహెచ్ఎంసిటిలో కె. రాహు ల్(8.89), బీఎస్సీలో కె.ధనుంజయ రావు (9.82) సీజీపీఏలతో ప్రథమ స్థానంలో నిలిచారు.

**ఈసారి మెరుగైన ఫలితాలు;** గతంలో ఉత్తీర్ణత శాతం 50కి మించేది కాదు. గత ఏడాది కాలంగా విశ్వవిద్యాలయంలో చేపడుతున్న సంస్కరణలు మంచి ఫలితాలను అం దించాయి. డిగ్రీ పరీక్షల ఫలితాలలో మెరుగైన ప్రగతి కనిపించింది. దీని ఫలితంగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు మంచి డిమాండ్ ఏర్పడుతుంది. క్యాం పస్లో ప్రవేశాలకు భారీగా డిమాండ్ కలుగుతుం ది. అదే విధంగా అనుబంధ కళాశాలల్లో సైతం పీజీ సీట్లు పూర్తి స్థాయిలో భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది.

# జర్నలిజంలో రాజుకుమార్‌కు పీహెచ్‌డీ



**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్ర విశ్వ విద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో పరిశోధన చేసిన చినిమిల్లి రాజకుమార్ కు ఏయూ పిహె వచ్చింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పిహె అవార్డు ప్రొసీడింగ్ స ర్టిఫికేట్ ను ఇచ్చి అభినందించారు. రాజకుమార్ సమాచార హ క్కు అంశంపై విజయవంతంగా.. పరిశోధన చేశారు. జరలిజం అధ్యాపకులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ చల్లా రామ ఎఁకృష్ణ పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. అనంతరం జర్నలిజం పరిశోధకులు, రాజ్ కుమార్ కు అభినం దనలు తెలిపారు.

# విద్యార్థుల సందేహాల నివృత్తి




**ఏయూన్యూస్, నవంబర్;** ఏయూలో 'డయల్ 'యువర్ వర్సిటీ' కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థుల సందేహాలను వర్సిటీ రెక్టార్ ఆచార్య కె. సమత, ఇంచార్జి రిజి: స్టార్ ఆచార్య జి.వి. రవీంద్రనాథ్ బాబు నివృత్తి చేశారు. కార్యక్రమంలో సీడీసీ డీన్ ఆచార్య సి. హెచ్. పాండురంగారెడ్డి, ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి. సుధాకరరెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య మమత, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరిప్రకాష్, కంట్రోలర్ ఆదిలక్ష్మి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే దేశ వికాసం

**ఏయూన్యూస్, నవంబర్;** విద్యతోనే దేశ వికాసం సాధ్యపడుతుం దని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరిం -చుకుని ఏయూ పరిపాలనా భవనంలో బుధవారం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ నేడు జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నారన్నారు ఆజాద్ లాంటి దేశభక్తుల సేవలను యువతం గుర్తుచేసుకుంటూ ఉన్నతంగా ఎద గాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. మత, ఇన్ చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి. రవీంద్రనాథ్ బాబు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రాజనీతిశాస్త్రంలో ఉదయ్‌కు డాక్టరేట్

**ఏయూన్యూస్, నవంబర్;** ఏయూ రాజనీతి విభాగంలో పరిశోధక విద్యార్థి ఉదయ్ కు ఏయూ డాక్ట రేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో డాక్టరేట్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా మరెన్ని పరిశోధనలు జరపాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి ఉదయ కుమార్ అభినందించారు.



# శ్రీనివాస రామానాయుడుకి పీహెచ్‌డీ

**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసిన ఎం. శ్రీనివాసరామానాయుడుకి ఏయూ డాక్ట రేట్ అవార్డు వచ్చింది. ఆ విభాగం ఆచార్యులు డాక్టర్ పి. రాజేష్ కుమార్ పర్యవేక్షణలో స్టడీస్ ఆన్ సాఫ్ట్ కంప్యూటింగ్ టెక్నిక్స్ ఫర్ మల్టిలెవెల్ త్రెషోల్డింగ్ ఇమేజ్ సెగ్నెంటేషన్ అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేసారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఎం. శ్రీనివాసరామానాయుడుకు పిహెచ్ అవార్డు సర్టిఫికేట్ ఇచ్చి అభినందనలు తెలిపారు.




# రాంకీ అలమండకు ఏయూ డాక్టరేట్

**ఏయూన్యూస్, నవంబర్;** ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ డిపార్ట్మెంట్ పరిశోధన విద్యార్థి రాంకీ అలమండకు ఏయూ పిహెచ్ఐ డిగ్రీను ప్రకటించారు. ఆచార్య ప్రొఫెసర్ కె. వెంకటసుభయ్య, డా. కె. భ్రమ్మరాజుల పర్యవేక్షణలో ఇన్ఫ్యూలి యెన్స్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఫార్మడ్ టి1, బి2 ప్లాక్టికల్స్ ఆన్ మెకానికల్ అండ్ ట్రిబాలిజికల్ కెరెక్టరిక్స్ ఆఫ్ ఏఏ 5 754 టీ1 బి2 కాంపోజిట్స్ అనే అంశంపై చేరిన పరిశోధన ఈపిహెచి డిగ్రీ లభించింది. ఈ సందర్భంగా విద్యాలయ ఉపకులపతి ఆచార్య పిజిడి ప్రసాదొడ్డి తన కార్యాలయంలో రాంకీ అలమండకు సంబందిత ఉత్తర్వులను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



# శివప్రసాద్‌కు డాక్టరేట్

**ఏయూన్యూస్, నవంబర్;** నేషనల్ బయోగ్రాఫిక్ కంట్రోల్ ఏ స్టోరీ పై ఆంధ్రవిశ్వవిద్యాలయం లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ విజయవంతంగా పరిశోధన చేశారు. సిహెని విభాగంలో పరిశోధన చేసిన సేనాపతి శివప్రసాద్ కు అవార్డు వచ్చిన సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. కలెక్షన్ డవ లప్మెంట్ అండ్ హిడేడి ప్రొసిడింగ్ ఆర్గనైజేషన్ ఇన్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా అండ్ సర్టిఫికేట్ అంశంపై చేరిన పరిశోధన ఈపిహెచి డిగ్రీ లభించింది.



# మహిళలపై దాడులకు కారణాలు అన్వేషించాలి

## ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



**ఏయూన్యూస్, నవంబర్;** మహిళలపై జరుగుతున్న దాడులను అరి కట్టాలని, వాటికి గల కారణాలను శాస్త్రీయంగా అధ్య యనం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసా దరెడ్డి అన్నారు. 'మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యలు - న్యాయ దృక్కోణాలు' అంశంపై ఏయూ మహిళా అధ్యయనం కేంద్రం సోమవారం నిర్వహించిన ఒక రోజు వెబినార్ను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. మహిళలపై దాడుల నియంత్రణకు తగిన సూచనలు అందించాలన్నారు. తద్వారా పాలకులు మరింత పటిష్టంగా చర్యలు చేపట్టడం సాధ్యపడుతుందన్నారు. ఏపీ మహిళా కమీషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ సామాజిక దురాగతాలను అరికట్టేలా మహిళా కమీ షన్ చర్యలు చేపడుతోందని తెలిపారు. దిశ యాప్ మహిళల రక్షణకు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. ఏపీ సైబర్ క్రైమ్ విభాగం ఎస్పీ జి.ఆర్. రాధిక మాట్లాడుతూ యువత నిత్యం జాగరూక తతో వ్యవహరించాల్సిన అవసరం ఉంద న్నారు. కేంద్రం ఇన్చార్జి సంచాలకులు డాక్టర్ పి.ఉష మాట్లాడుతూ మహిళల భద్రత, సాధికారతకు తమ కేంద్రం పనిచేస్తోందన్నారు. దిశ చట్టం, మహిళల రక్షణ చట్టాలపై న్యాయవాది రహిము న్నీసా బేగం అవగాహన కల్పించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

**ఏయూన్యూస్, నవంబర్;** గ్రంథాలయాలు పక్కన పెట్టి నేటి తరం ఫేస్ బుక్ కు అంకితమవడం సరికాద ఏయూ వీసీ ప్రసాదరెడ్డి అన్నారు. డాక్టర్ వి.ఎస్ కృష్ణా గ్రంథాల గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆన్లైన్ విధానంలో నిర్వ వారోత్సవాలను వీసీ ప్రసాదరెడ్డి ఆన్లైన్లో ప్రారంభించారు. భవిష్యత్ తరాల అవసరాలు తీర్చే దిశగా పనిచే న్నారు. డిజిటల్ లైబ్రరీలు, పుస్తకాల డిజిటలై యాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి జేషన్ ఎంతో కీలకమన్నారు. గ్రంథాలయాధికారి ఆచార్య కె. విశ్వేశ్వరరావు రమాదేవి, హైమావతి, రామలక్ష్మిపాల్గొన్నారు.






# బాలల స్నేహ గ్రామం నిర్మాణానికి నవసూచికల గోడపత్రిక విడుదల

**ఏయూన్యూస్, నవంబర్;** బాలల స్నేహ గ్రామం నిర్మాణానికి నవసూచికలు అంశంపై బాలల హక్కుల వారోత్సవాలు (నవంబర్ 14 నుంచి 20 వరకు) సందర్భంగా ఏపీ ప్రొబైల్స్ గ్రూప్ విశాఖ ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ (వీఎఫ్సీఆర్) రూపొందించిన గోడపత్రికను ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.విజిడి ప్రసాదరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 1989లో ఐక్యరాజ్యసమితిలో బాలల హక్కుల పరిరక్షణలో కట్టుబడి ఉంటామని మన దేశం సంతకం చేసిన సందర్భంగా ప్రతి ఏటా నవంబర్ 14 నుంచి 20వరకు బాలల హక్కుల వారోత్స వాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విశాఖఫోరమ్ బాలల హక్కుల పరిరక్షణకు నవఅంశాలపై ఒక గోడపత్రికను రూపొందించింది. బాల్యవివాహాలు లేకపోవడం బాలలందరూ బడికి వెళ్ళడు. పోషకాహారం తీసుకోవడం ప్రామాణికులుగా పోస్టర్ రూపొందించడం అభినందనీయమని కుటుంబాలలో పోస్టర్ను అన్ని వార్డులు, గ్రామాలలో అందజేస్తామని విశాఖ ఫోరమ్ సహాయ హింసలేకపోవడం కార్యదర్శి రహీమున్నీసా బేగమ్, దుర్గాదేశముఖ్ మహిళాకేంద్రం డైరెక్టర్ డాక్టర్ పి.ఉషా, మహిళా యాక్షన్ సంస్థ ప్రతినిధి డి. ఇందు పాల్గొన్నారు.




# డిసెంబరు 17 నుంచి 'ఐజీసీ-2020




**ఏయూన్యూస్, నవంబర్;**

ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 17 నుంచి 19వ తేదీ వరకు ఇండియన్ జియోటెక్నికల్ కాన్ఫరెన్స్ 2020ను ఆన్లైన్లో నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తెలిపారు. సదస్సు పోస్ట ర న్ను గురువారం విడుదల చేశారు. సదస్సును 14 విశిష్ట. ఎ అంశాలపై నిర్వహిస్తామని, 327 పరిశోధన పత్రాలపై చర్చి స్తారని తెలిపారు. సదస్సులో ఆచార్య చార్లెస్ ఎన్. కాన్వాన్ వర్సిటీ ఆచార్యులు జి.హాన్, ఒట్టావా వర్సిటీ ఆచార్యులు సాయి వానపల్లి, ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ అధ్య క్షుడు ఆచార్య జి.ఎల్.శివకుమార్ బాబు తదితరులు కీలక ఉపన్యాసాలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఐజీ.ఎస్. విశాఖ చాప్టర్ చైర్మన్ ఆచార్య సత్యనారాయణ రెడ్డి, కార్య ధిపతి ఆచార్య టి.వి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

**- డిపార్ట్ మెంట్ ల వారీ గా ప్రిన్సిపాల్స్ కు స్వయం ప్రతిపత్తి**
**- ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆన్లైన్లోనే తరగతులు**
**- బ్యాచ్ వారీగా విద్యార్థుల విభజన..**
**- మేనేజ్ మెంట్ విద్యార్థులకు పూర్తిగా ఆన్లైన్లోనే**

**ఏయూన్యూస్, నవంబర్;** కరోనా నేపథ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తరగతుల నిర్వహణకు సంబందించిన షెడ్యూల్ విడుదలపై ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నెల

ఇచ్చారు. ఇప్పటికే పలువురు ప్రిన్సిపాల్స్ రెండు మోడల్స్ ను ఇన్చార్జి వీసీ దృష్టికి తీసుకువచ్చి మేరకు. తరగతులను నిర్వహించాలని తెలిసింది. వారు తీసుకువచ్చిన మోడల్ని ఈ నెల 11వ




ఏదో తేదీ నాటికి షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులు భావించినప్పటికీ 11వ తేదీ వరకు పరీక్షలు ఉండడంతో మరోసారి షెడ్యూల్ ప్రకటన వాయిదా పడింది. అయితే, తరగతుల నిర్వహణకు సంబంధించి ఇప్పటికీ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. యూనివర్శిటీ మొత్తం తరగతుల నిర్వహణ కాకుండా డిపార్ట్మెంట్ ల వారీగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేసేలా ఆయా ప్రిన్సిపాళ్లకు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ స్వయం ప్రతిపత్తి.

షెడ్యూల్ విడుదల చేయాలని ఇన్చార్జి వైస్ చాన్సలర్తో సహా యూనివర్శిటీ అధికారులు భావిస్తున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో హాస్టల్లో ఒక్కో గదిని ఒకరికి మాత్రమే కేటాయించే పరిస్థితి ఉండడంతో విడతల వారీగా విద్యార్థులకు తరగతులు నిర్వహించేలా రూపొందిస్తున్నారు. ఒక్కో విడత తరగతులకు హాజరయ్యే విద్యార్థి నెలలో కనీసం 21 రోజుల పాటు బియోనివర్శిటీలో ఉంటారు. అనంతరం మరో బ్యాచ్ విద్యార్థులను తరగతులకు పిలుస్తారు..




## వసతి ఇబ్బంది వల్లే..

కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో విద్యార్థులకు వసతి ప్రధాన సమస్యగా మారుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకునే అధికారులు ప్రత్యేకంగా షెడ్యూల్ విడుదల చేయాలని భావిస్తున్నారు. ఈ నెల 11 వరకు పీజీ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలు పూర్తయిన తరువాత వారికి 21 రోజులపాటు తరగతులు నిర్వహించి పంపించాలని ప్రిన్సిపాల్ ఒకరు ఉన్నతాధికారులకు సూచించారు. వీరికి క్లాసులు పూర్తయిన 21 రోజుల తరువాత కొత్తగా చేరిన విద్యార్థులకు మరో 21 రోజుల పాటు. తరగతులు నిర్వహించాలని సూచించారు. అయితే పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో చాలా తరగతులకు మంది హాజరు కావాలన్న ప్రణాళికతో రానందున ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అదే సమయంలో తరగతులకు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకురావాల్సి ఉన్నందున పరీక్షల అనంతరం ఐదు రోజుల సమయం ఇచ్చి తరగతులు ప్రారంభించాలని మరో ప్రిన్సిపాల్ సూచించారు. సైన్స్, ఆర్ట్స్ కాలేజీలకు ఈ రెండు మోడల్స్ ప్రకారం తరగతులు నిర్వహణన ఉన్నతాధికారులు మొగ్గు చూపుతున్నారు.

## ఇంజనీరింగ్.. ఫార్మసీ ఇలా...

ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మాత్రం మరో మోడల్ను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్ క్లాసులను కొనసాగిస్తూ.. మొదటి విద్యార్థులను మాత్రం బ్యాచ్లుగా విడదీని తరగతులు నిర్వహించాలని యోచిస్తున్నారు. ఒక్కో బ్యాచ్ విద్యార్థులు నెలలో 21 రోజులపాటు తరగతులకు వచ్చి, ల్యాబ్ వర్క్ పూర్తి చేసుకుని వెళ్లేలా షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు. మొదటి ఏడా విద్యార్థులకు తరగతులు జరుగుతుంటే రెండ మూడో ఏడారి విద్యార్థులకు ఆన్లైన్ క్లాసు జరుగుతాయి. డిసెంబర్ మొదటి వారం వాటికి విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థుల కేటాయించనున్నారు. జనవరి నుంచి అవు పరిస్థితులను బట్టి రెండు, విద్యార్థులను తరగతులకు పిలవాలని భావిస్తున్నారు. మేనేజ్ మెంట్ కోర్సుకు ఆన్లైన్లో.

సైన్స్ ఆర్ట్స్ ఇంజనీరింగ్ ఫార్మనీ కాలేజీలు ఒక వెళుతుంటే 'మేనేజ్ మెంట్ కోర్సులు విద్యార్థులు పూర్తిగా ఆన్లైన్ క్లాసులను నిర్వహింహణ అధికారులు యోచిస్తున్నారు. ఎక్కువ విదేశీయులు ఉండదుతో వారికి ఇబ్బంద తలిత్తుకుండా ఈ నిర్ణయాన్ని తీసుకువల అధికారులు చెబుతున్నాను.


## ప్రిన్సిపాల్స్ కు స్వయం ప్రతిపత్తి



తరగతుల నిర్వహణపై ఆయా ప్రిన్సిపాలేకు స్వయం ప్రతిపత్తి ఇచ్చాం. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తరగతులు ఎలా నిర్వహించాలన్న దానిపై భిన్న మోడల్స్ నూ దృష్టికి వచ్చాయి. ఆయా డిపార్ట్మెంట్ విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా షెడ్యూల్ను బూరు చేస్తాం. షెడ్యూల్ విడుదలయ్యేంత వరకు ప్రస్తుతం కొనసాగుతున్నట్లుగా ఆన్లైన్ క్లాసులుగా జరుగుతాయి. ఈ నెల 11 నాటికి మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థుల పరీక్షలు పూర్తవుతాయి. అనంతరం షెడ్యూల్ విడుదల చేస్తాం యూనివర్శిటీ అనుబంధ కళాశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు తరగతులు జరుగుతున్నాయి.

– వీసీ ప్రొఫెసర్ పీవీజిడి ప్రసాదరెడ్డి,

# మహిళల గౌరవం, హక్కులు పరిరక్షించాలి




**ఏయూన్యూస్, నవంబర్;** మహిళల గౌరవం హక్కుల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన హ్యూమన్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ మెజర్స్ సదస్సును ఆయన ఆన్లైన్ విధానంలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు వినియోగవస్తువు కాదన్నారు. వారికి పూర్తి బద్రత, రక్షణ కల్పించడం మన బాధ్యతగా నిలుస్తుందన్నారు. ఏయూ ఈ దిశగా తొలి అడుగు వేస్తూ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. విశ్రాంత ఐపీఎస్ 'అధికారి పిఎం నాయర్ మాట్లాడుతూ సామాజిక సమస్యలను పరిష్కారాలు చూపడంలో యువత ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏపి మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పాల్గొని తమ సంఘీభావం వ్యక్తంచేశారు. మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సుమత, ఏపి మహజళా కమీషన్ సంచాలకులు రావూరి సూయిజ్ స్టెల్లా మేరీస్ కళాళవాల సోషల్ వర్క్ విభాగాధిపతి మేరీ, న్యాయవాది రెహామున్నీసా బేగం, తదితరులు పాల్గొన్నారు..

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422